# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 12, ఫిబ్రవరి 2026 16 పేజీలు




కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణం,పూర్తిస్థాయి ఏర్పాట్లు వెరసి కార్పోరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా బుధవారం ముగిసాయి.మొదట మందకొడిగా మొదలైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నానికి పుంజుకొని, సాయంత్రం సమయానికి వేగవంతం అయ్యిందనే చెప్పుకోవచ్చు.

# ప్రశాంతంగా ముగిసిన.. పుర పోరు





**పోలింగ్ శాతం :**

మేధావుల,పోరాటాల గడ్డగా పేరొందిన నగరంలో ప్రస్తుత ఎన్నికల్లో పోలింగ్ శాతం, గత ఎన్నికలతో పోలిస్తే పెద్దగా పెరగనట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి..2020 కరీంనగర్ నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల్లో మొత్తం 60 డివిజన్లలో పోలింగ్ శాతం 62.52శాతంగా నమోదైంది..ఎక్కువగా హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీ ఓటింగ్ శాతంతో పోలిస్తే ఉదయం నుండి కూడా కార్పొరేషన్ పోలింగ్ శాతం తక్కువగానే నమోదయ్యింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 340580 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళా ఓటర్లు 170858,పురుష ఓటర్లు 169679,ఇతరులు 43 ఉన్నారు. మొత్తం 477 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల

2 లో..

**అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు**

**కాయ్ రాజా కాయ్**



2 లో..

## పోలింగ్ కేంద్రం వద్ద లాఠీ-ఛార్జ్

**కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త :** ప్రశాంతంగా సాగిన ఎన్నికల వేళ అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు కరీంనగర్ జిల్లాలో బుధవారం చోటు చేసుకున్నాయి.పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ సంఖ్యలో గుమిగూడిన కార్యకర్తలు వెళ్లగొట్టి, ఓటర్లను పోలింగ్ బూత్ లోకి ప్రశాంతంగా పంపించేందుకు ప్రయత్నం చేసిన పోలీసులపై కొందరు ఆకతాయిలు జులుం చూపెట్టడంతో లాఠీ-చార్జ్ కి దారితీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఓ పోలింగ్ బూత్ లో దొంగ ఓటింగ్ జరుగుతుందని ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో గుమిగూడగా అక్కడ జరిగిన లాఠీ-చార్జిలో దాదాపు 6గురు వ్యక్తులు గాయపడినట్లు సమాచారం..

మంకమ్మతోటలో ఒక పార్టీకి చెందిన కార్యకర్తలు, మరో పార్టీకి చెందిన వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేయగా సకాలంలో స్పందించిన రక్షకభటులు లాఠీలతో పరిస్థితి అదుపులోకి తెచ్చినట్టు సమాచారం. ప్రత్యర్థి పార్టీ నాయకులు తమ పార్టీ అభ్యర్థికి చెందిన ఫోన్ పగలగొట్టి, డబ్బులు దోచుకున్నారని, సదరు పార్టీలో కీలక స్థానంలో ఉన్న నేత రాంనగర్ పోలింగ్ కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న నాయకుడు ఒకరు తమ పార్టీకి చెందిన కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్న వెంటనే పోలీసు వాహనం నుండే సదరు కార్యకర్తను తీసుకువెళ్లడం విశేషం. ఏది ఏమైనా ఎన్నికల నియమావళిలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకే పోలీసులు లాఠీఛార్జ్ చేసినట్లు సమాచారం...

## సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్

**పూర్తిస్థాయి నియామకంతో సంస్థకు నూతన దిశ - పరిపాలనలో అనుభవం, ఉత్పత్తిలో వేగం లక్ష్యం**

గోదావరిఖని ,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్గా 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను ప్రభుత్వం బుధవారం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



2వ పేజిలో...

ఇప్పటివరకు షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ శాఖలో కార్య దర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను ఆ పదవి నుంచి బదిలీ చేస్తూ సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీగా నియమించారు. అదే ఉత్తర్వుల్లో, సింగరేణి సీఎండీగా ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వహిస్తున్న డి. కృష్ణ భాస్కర్,

## అభ్యర్థుల భవితవ్యం బాక్సుల్లో

**జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్, 70.13శాతం నమోదు**

**ధర్మపురి మున్సిపాలిటీలో అత్యధిక 75.25 శాతం పోలింగ్**

**రాయికల్ మున్సిపాలిటీలో అత్యల్ప 69.46శాతం పోలింగ్**

**రాయికల్ 9 వ అవార్డులో పది నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం**

**మెట్పల్లిలో అంగన్వాడి టీచర్‌ను ఎన్నికల నుండి తొలగింపు**

**ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్‌కు బ్యాలెట్ బాక్సుల తరలింపు**

2వ పేజిలో...

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త; మున్సిపల్ ఎన్నికలు జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో ఐదు మున్సిపాలిటీలో ఉన్నాయి. జగిత్యాల ,ధర్మపురి ,కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ మున్సిపాలిటీలలో 70.13 శాతం పోలింగ్ ప్రశాంతంగా ఎలాంటి

## ముగిసిన మున్సిపల్ పోరు

### మొదటి పేజీ తరువాయి..

ప్రక్రియ నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి, విస్తృతంగా ఓటు హక్కు వినియోగించాలని కార్పొరేషన్ అధికారులు ప్రచారం నిర్వహించినా, ప్రజలు మాత్రం తాము అనుకున్నదే చేసినట్లు సమాచారం..477 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 62.98 శాతం పోలింగ్ నమోదైంది. అందులో 66 డివిజన్లలో మొత్తం 340580 ఓటర్లలో 214486 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 108888 మంది మహిళ ఓటర్లు, 105579 పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.అదేవిధంగా జమ్మికుంట మున్సిపాలిటీలో 30 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 79.81 శాతం పోలింగ్ నమోదయింది.మొత్తం 34455 మంది ఓటర్లు ఉండగా 27498 ఓటర్లు ఓటు వేశారు. హుజూరాబాద్ మునిసిపాలిటీలో 30 వార్డులకు జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం 81.47 గా నమోదయింది. ఈ మున్సిపాలిటీలో 29531 మంది ఓటర్లు ఉండగా 24060 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.చొప్పదండి మున్సిపల్ పరిధిలో 14 వార్డులు ఉండగా పోలింగ్ శాతం 78.76గా ఉంది. మొత్తం ఓటర్లు13916 మంది కాగా 10960 మంది ఓటు వేశారు.అక్కడక్కడా ఆందోళన :కార్పొరేషన్ వ్యాప్తంగా ఎన్నికలు సజావుగా సాగినా అక్కడక్కడా జరిగిన చెదురు మదురు ఘటనలు ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాయనే అనుకోవచ్చు. జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా జరిగిన లాఠీచార్జి, కిసాన్ నగర్ లో జరిగిన వాగ్వివాదం, రాంనగర్ లో జరిగిన పార్టీ అభ్యర్థుల గొడవ, 45వ వార్డులో జరిగిందని తెలుస్తున్న లాఠీచార్జి ఉద్రిక్త పరిస్తితులకు దారితీసింది. ఓ పార్టీకి సంబంధించిన 6గురు కార్యకర్తల చేతులు విరిగినట్టు, 57వ డివిజన్ లో రెబల్ అభ్యర్థితో పోలీసులు బాహాబాహీకి దిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..కాయ్ రాజా కాయ్ :అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల పోరు ముగియగానే మరో పోరు షురూ అయ్యిందని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తుంది. ఒక్కో డివిజన్, ఒక్కో అభ్యర్థి తో పాటు బాద్షా ఎవరవుతారు అనే విషయంపై లక్షల్లో పందాలు కాస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభ్యర్థులు పెట్టిన ఖర్చు కంటే కూడా పందెం రాయుళ్ల ఖర్చు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం100శాతం ఓటింగ్ జరిగేలా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేసి,ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో పెరగలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గత ఎన్నికల కంటే 1శాతం ఎక్కువ ఓటింగ్ కరీంనగర్ కార్పొరేషన్ లో పెరగకపోవడం అనేది గమనార్హం..

## సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్

### మొదటి పేజీ తరువాయి..

ఐఏఎస్‌ను ఆ అదనపు బాధ్యతల నుంచి విముక్తి కల్పించారు. గత కొంతకాలంగా సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీ లేకపోవడంతో పరిపాలనా నిర్ణయాల్లో ఆలస్యం, విధాన అమలులో స్పష్టత లోపించిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి అధికారి నియామకం సంస్థకు స్థిరత్వాన్ని తీసుకురానుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలనా రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి. జిల్లా కలెక్టర్‌గా పలు జిల్లాల్లో సేవలందించిన ఆయన ఎన్నికల నిర్వహణ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక బాధ్యతలు చేపట్టి సమర్థతను చాటుకున్నారు. వైద్య విద్యాభ్యాసం ఉన్నప్పటికీ, పరిపాలనా వ్యవహారాల్లో క్రమశిక్షణ, సమగ్ర దృష్టితో పనిచేసే అధికారి గా గుర్తింపు పొందారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోంది. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు సరఫరాలో ప్రధాన బాధ్యత నిర్వహిస్తోంది. ఇటీవలి కాలంలో బొగ్గు ఉత్పత్తి, ఆర్థిక నిర్వహణ, వ్యయ నియంత్రణ, ఆధునీకరణ చర్యలపై సంస్థ మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అనుభవజ్ఞుడైన అధికారిని పూర్తి స్థాయిలో నియమించడం సమయోచిత నిర్ణయంగా భావిస్తున్నారు.సంస్థలో పరిపాలనా సమన్వయం పెంపు, ఉత్పత్తి లక్ష్యాల సాధన, సాంకేతిక ఆధునీకరణ, కార్మిక సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి పెంపు, వ్యయ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాల అమలు వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగేందుకు ఈ నియామకం దోహదం చేస్తుందని భావిస్తున్నారు.సింగరేణి సంస్థ గతంలో పలు సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, సరైన నాయకత్వం లభిస్తే మరింత పురోగతి సాధించే సామర్థ్యం ఉన్నదనే అభిప్రాయం ఉంది. పూర్తి స్థాయి సీఎండీ నియామకంతో విధాన పరమైన స్పష్టత, నిర్ణయాల్లో వేగం, బాధ్యతాయుత పరిపాలనకు మార్గం సుగమం కానుంది.డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ నాయకత్వంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు, కార్మిక సంక్షేమం, సంస్థాగత పారదర్శకత, ఆర్థిక స్థిరత్వం దిశగా మరింత ముందడుగు వేస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## అభ్యర్థుల భవితవ్యం బాక్సుల్లో

### మొదటి పేజీ తరువాయి..



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఐదు మున్సిపాలిటీల లో మొత్తం 136 వార్డులకు, 379 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులో గాను 149 పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయగా 94800 ఓటర్లు ఉన్నారు 65 985 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 69 .60 శాతం పోలింగ్ నమోదయింది.ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా 29 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశారు ఓటర్లు 14035 గాను 10 562 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 75.25 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు ఉండగా 102 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయగా 63,507 మంది ఓటర్లకు గాను 44,115 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 69.46శాతం పోలింగ్ నమోదు అయింది.అలాగే మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులకు గాను 75 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయగా 462 01 మంది ఓటర్లకు గాను 31 975 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 69.201శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 24 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 13,084 ఓటర్లకు గాను 98 08 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 74.13శాతం పోలింగ్ నమోదు అయినది.ఓటర్లు ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్దకు మహిళలు యువకులు పెద్ద ఎత్తున బారులు తీరారు. వృద్ధులకు మహిళలకు వీల్ చైర్లు ఏర్పాటు చేయడంతో లోనికి మున్సిపాలిటీ సిబ్బందిచే వీల్ చెరువులో తీసుకొని వచ్చి తమ ఓటు హక్కును వృద్ధులు వికలాంగులు సద్వినియోగం చేసుకున్నారుఓటర్లు ఎంతో చైతన్యంతో, బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువ ఓటర్లు ఎన్నికల ప్రక్రియ లో ఉత్సాహంగా పాల్గొన్నారు.కాగా ఉదయం రాయికల్ మున్సిపాలిటీలో 9వ వార్డులో కి 8 వార్డు బ్యాలెట్ పేపర్లు తేవడంతో పది నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైనది. అలాగే మెట్పల్లిలో ఓ వార్డులో అంగన్వాడీ టీచర్ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేస్తున్నదని బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఓటర్లు నిరసన వ్యక్తం చేయడంతో ఆమెను ఎన్నికల విధులనుండి తాత్కాలికంగా తొలగించారు. అలాగే జగిత్యాల పట్టణంలోని శ్రీరామ చౌరస్తా వద్ద ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు కండువాలు వేసుకొని లోనికి రావడంతో రెండు పార్టీల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు ఆ ప్రాంతం నుండి వారిని చెల్లాచెదరుగా తరిమివేయడంతో ఎలాంటి ఘర్షణ జరగలేదు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలకు, ఎన్నికల్లో పాల్గొని సమన్వయం తో పనిచేసిన వివిధ స్థాయిల అధికారులకు, పోలీస్ న్యయత్రాంగానికి, ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, భద్రతా ఏర్పాట్లు పకడ్బం దీగా నిర్వహించడం వల్ల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాం తంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# మున్సిపల్ పోరులో కాంగ్రెస్‌కు ఆధిక్యం?

### ఎగ్జిట్ పోల్స్ వెల్లడి

### రామగుండంలోనూ హస్తానికి మెజారిటీ సూచన

**గోదావరిఖని, ప్రభాతవార్త**

తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించే అవకాశముందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేసింది. అయితే అధికారిక ఫలితాలు ఈ నెల 13న ప్రకటించనున్నారు.ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం నిర్వహించిన ఈ సర్వే ప్రకారం పట్టణ ఓటర్లు ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.అభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలు కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణాన్ని సృష్టించినట్లు సర్వే సూచిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య ఓట్ల చీలిక కూడా అధికార పార్టీకి లాభం చేకూర్చిన అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ 30 నుంచి 34 వార్డులు గెలుచుకునే అవకాశముందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. బీఆర్ఎస్ 16 నుంచి 20 వార్డులు, బీజేపీ 3 నుంచి 6 వార్డులు, స్వతంత్ర అభ్యర్థులు 4 నుంచి 7 వార్డుల్లో విజయం సాధించే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. ఈ అంచనాలు నిజమైతే రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించే అవకాశముంది.రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయని సర్వే పేర్కొంది. పట్టణ ఓటర్లు స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల, పారదర్శక పరిపాలన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఓటు వేసినట్లు అంచనా వేస్తోంది. ముఖ్యంగా నీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి అంశాలు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.అయితే ఎగ్జిట్ పోల్స్ తుది ఫలితాలకు ప్రతిబింబం కాకపోవచ్చని రాజకీయ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. గతంలో కొన్ని సందర్భాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు భిన్నంగా వచ్చిన ఉదాహరణలు ఉన్నాయి. దీంతో అన్ని పార్టీలు ఫలితాలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.మరోవైపు ఎన్నికల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ నెల 13న ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమై, అనంతరం ఫలితాలు ప్రకటించనున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పట్టణ స్థానిక సంస్థల ఫలితాలు కీలక సంకేతాలను ఇవ్వనున్నాయి.ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయా? లేక తుది ఫలితాలు వేరే చిత్రాన్ని చూపిస్తాయా? అన్న ఉత్కంఠ నెలకొంది. అన్ని పార్టీలు తమ విజయంపై ధీమా వ్యక్తం చేస్తుండగా, తుది తీర్పు ఓటర్లదేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జిల్లాలో ముగిసిన మున్సిపల్ 'మహా' సంగ్రామం

**-బాక్సుల్లో అభ్యర్థుల జాతకం**

**-జిల్లావ్యాప్తంగా జోరుగా పోలింగ్**

**-సుల్తానాబాద్‌లో రికార్డు స్థాయిలో 81.53 శాతం ఓటింగ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. జిల్లావ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 407 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో మందకొడిగా సాగిన ఓటింగ్, మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. మహిళలు, వృద్ధులు, యువ ఓటర్లు క్యూ లైన్లలో భారీగా కనిపించారు.

### గణనీయంగా పెరిగిన ఓటింగ్ శాతం

జిల్లాలో అత్యధికంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 81.53 శాతం ఓటింగ్ నమోదై అధికారులను ఆశ్చర్యపరిచింది. ఇక్కడ 16,824 ఓట్లకు గాను 13,716 ఓట్లు పోలయ్యాయి. మంథని మున్సిపాలిటీలో 76.76 శాతం (11,056 ఓట్లు), పెద్దపల్లి మున్సిపాలిటీలో 73.54 శాతం (32,201 ఓట్లు) పోలింగ్ జరిగింది. జిల్లాలోనే అతిపెద్దదైన రామగుండం కార్పొరేషన్‌లో 1,79,624 ఓట్లకు గాను 1,24,520 ఓట్లు పోలై 69.32



శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా యంత్రాంగం కల్పించిన ప్రత్యేక వసతులు, ముఖ్యంగా దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్లు, ర్యాంపులు ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడ్డాయి.

### కట్టుదిట్టమైన భద్రత.. స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంలు

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలింగ్ ముగిసిన వెంటనే అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను సీల్ చేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎస్కార్ట్ వాహనాల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో గ్రాఫీ చేస్తూ పూర్తి పారదర్శకతను పాటించారు.

### 13న తేలనున్న అభ్యర్థుల జాతకం

ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్టీల గెలుపోటములను నిర్ణయించే ఈ తీర్పు ప్రస్తుతం ఈవీఎంలలో భద్రంగా ఉంది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. రౌండ్ల వారీగా ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు కౌంటింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రచారంలో చూపిన ఉత్సాహం ఫలితాల్లో ఎవరికి అనుకూలంగా మారుతుందో తెలియాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.

# రామగుండం కార్పొరేషన్‌లో 69.32శాతం పోలింగ్

**ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్ ప్రక్రియ**

**మహిళల ఉత్సాహం స్పష్టంగా కనిపించిన తీరు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. నగరపాలక పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం 272 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.మొత్తం 59 డివిజన్లలో 1,79,624 మంది ఓటర్లు నమోదు కాగా, వారిలో 1,24,520 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం పోలింగ్ శాతం 69.32గా నమోదైంది. ఓటింగ్‌లో మహిళలు స్వల్పంగా పురుషుల కంటే అధికంగా పాల్గొనడం గమనార్హం. 62,868 మంది మహిళా ఓటర్లు, 61,640 మంది పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకోగా, 12 మంది ఇతర వర్గాలకు చెందిన ఓటర్లు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు.ఉదయం కొంత మందగమనంగా సాగిన పోలింగ్, మధ్యాహ్నం తర్వాత వేగం పుంజుకుంది. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు




తరలివచ్చారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించగా, అధికారులు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు నమోదు కాలేదు.పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఓట్ల లెక్కింపు నిర్ణీత తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తంగా రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం రాజకీయ పార్టీలకు ఉపశమనం కలిగించింది.

# లక్కారంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం యూనియన్ బ్యాంక్ బేగంపేట్ ఎక్స్ రోడ్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమోళి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గోపికృష్ణ అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా మేనేజర్ గోపికృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఖాతాదారుడు బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డు, పాన్ కార్డులను తప్పనిసరిగా లింక్ చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఆర్థిక భద్రత కోసం ప్రతి ఒక్కరూ బీమా (ఇన్సూరెన్స్) చేయించుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. సర్పంచ్ చంద్రమోళి మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలను గ్రామస్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చల్లూరి రాజకుమార్, బ్యాంకు సిబ్బంది సదానందం, అశోక్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### విద్యుత్ షాక్ తో మేక మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గంగుల రమేష్ మేక విద్యుత్ షాక్ తో మృతి చెందింది. బుధవారం ఇదే గ్రామానికి చెందిన దబ్బేట సుధాకర్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మేక మృతి చెందింది. విద్యుత్ అధికారులు విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### హార్వెస్టర్ టైర్ల చోరీ

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు హార్వెస్టర్ టైర్ల ను దొంగలించారు.గ్రామానికి చెందిన పుట్ట రోహిత్ అనే రైతు తన హార్వెస్టర్ ను గ్రామంలోని రోడ్డు పక్కన ఉంచాడు.మంగళవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు రెండు టైర్లను ఎత్తుకెళ్లారు.దీనిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు బాధిత రైతు వాపోయాడు.

# వేములవాడలో అభివృద్ధి విప్లవం

**-రెండేండ్లలో వందల కోట్లు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే వేములవాడ పట్టణం రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి ప్రత్యేక కృషితో అభివృద్ధి పరుగులు తీస్తుంది రాజన్న ఆలయ అభివృద్ధి కోట్ల రూపాయల ప్రగతి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 150 కోట్ల రూపాయలు రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల రూపాయలు నిత్య అన్నదాన సత్రం నిర్మాణం కొరకు 35 కోట్ల రూపాయలు మరియు ప్రత్యేక 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రొఫైల్ 2.18 కోట్ల రూపాయలు ఎస్టీ అభివృద్ధి 20 కోట్ల రూపాయలు భీమేశ్వర ఆలయ సదుపాయాలకు 6 కోట్ల రూపాయలు గుడి చెరువు బోటింగ్ సౌకర్యం 1.40 కోట్ల రూపాయలు బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు గోశాల అభివృద్ధి 2 కోట్ల రూపాయలు పట్టణ సుందరీ కరణ మౌలిక వసతులు మల్లారం జగిత్యాల బస్టాండ్ 2.65 కోట్ల రూపాయలు తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి 1 కోటి రూపాయలు కోరుట్ల బస్టాండ్ చెక్కపల్లి చౌరస్తా రోడ్డుకు9.98 కోట్ల రూపాయలు మూలవాగు నోటిఫికేషన్ 80 లక్షల రూపాయలు మార్కెట్ యార్డ్ యారన్ డిపో 50 కోట్లు సామాజిక భవనాలు సమగ్ర అభివృద్ధి అంబేద్కర్ భవన్1.30 కోట్ల రూపాయలు ఎస్సీ భవన్ 1.30 మరియు క్రిస్టియన్ భవన్ 1.30 మరియు షాది ఖానా 80 లక్షలు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు డ్రైనేజ్ పైప్ లైన్ పనులు10 కోట్లు గంగపుత్రుల గుడి బ్రిడ్జికి 80 లక్షలు కుల సంఘాలకు నిధులు3.36 కోట్ల రూపాయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1.43 కోట్లు పార్కింగ్ షెడ్ 49.65 లక్షలు మరియు టాయిలెట్ నిర్మాణాలు 95 లక్షలు మెయిన్ రోడ్డు డ్రైనేజ్ !! ఫుట్ పాత్ 8 కోట్లు సంక్షేమ కార్యక్రమాలు సీఎం సహాయ నిధి 3.11 కోట్ల రూపాయలు మరియు ఇందిరమ్మ ఇల్లు 485ఇళ్లకు 24.25కోట్లు 144కొత్త ఇళ్లకు 5.56కోట్లు మినీ స్టేడియం పనులు ప్రారంభం రెండేళ్లలోనే వేములవాడ లో కానివినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుంది

# కోరుట్లలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఎన్నికలు

**బారులు తీరి ఓటు హక్కు**

**వినియోగించుకున్న ప్రజలు**

**కోరుట్లలో 69.46 శాతం**

**పోలింగ్ నమోదు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కోరుట్ల పట్టణంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి. కోరుట్ల పట్టణంలో మొత్తం 63, 507 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 30,604, మహిళలు 32,901, ఇతరులు 2 ఉన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో భాగంగా పట్టణంలో 33 వార్డుల్లో బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించే ఎన్నికల కోసం 27 లోకేషన్లో 11 రూట్లు, 102 పోలింగ్ బూత్లను వార్డుల వారిగా ఏర్పాటు, ఆయా పోలింగ్ బూత్ల 102 మంది పివోలు, 102 మంది ఏపీవోలు, 306 మంది



ఓపీవోలను, ఆర్వో, ఏర్వోలు 13 మంది చొప్పున నియమించగా ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీ గా కొనసాగించారు. ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కుటుంబ సభ్యులు 13వ వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 63,507 ఓటర్లకు గాను 69.46!!తో 44,115 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 19,724 మంది పురుషులు 64.45!!తో, 24,391 మంది మహిళలు 74.13!!తో ఓట్లు వేశారు. ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలు 4, 667 ఎక్కువ ఓట్లతో10 శాతం ఓటు హక్కును వినియోగించుకోగా ప్రతి వార్డులో అభ్యర్థుల గెలుపులో మహిళలు కీలక పాత్ర పోషించనున్నారు. ఎన్నికల కేంద్రాలను ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమారులు పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సిబ్బంది వికలాంగులకు నడవలేని వారికి వీల్ చేర్ సహాయంతో కేంద్రానికి తీసుకువెళ్లి ఓటు వేయించే అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు ఎస్సై చిరంజీవి లతో పాటు పలువు ఎస్సైలు పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జడ్పి ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు,



ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను సందర్శించి వెబ్కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో లోపల మరియు బయట రెండు చోట్లా వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

**కాళేశ్వరం క్షేత్రంలో ఏర్పాట్లు**

**ముమ్మరం చేయాలని ఆదేశించిన**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆలయ అధికారులు బుధవారం ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, అర్చకులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను



అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మరియు అర్చకులు ఉత్సవాల ప్రాధాన్యతను కలెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, లింగోద్భవ కాల అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, మహా జాగరణ మరియు రథోత్సవం వంటి వేడుకల వివరాలను తెలియజేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని వారు కోరారు. ఆహ్వాన పత్రికను స్వీకరించిన అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరం క్షేత్రానికి మహాశివరాత్రి పర్వదినాన భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా మరియు వైద్య సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, ఆలయ అర్చకులు వెల్ది శరత్ చంద్ర శర్మ, జూనియర్ అసిస్టెంట్ దూది శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కోరుట్ల వార్త



# కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక వారోత్సవాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక వారోత్సవాలు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ దమ్మని లక్ష్మణ్ బ్యాంకులో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత సమావేశం లో భాగంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, ఫిక్సడ్ డిపాసిట్లపై మాట్లాడుతూ ఖాతాదారులు కెవైసి గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డి ఈ అంజయ్య, సీఈఓ గోపి బొండయ్య, వేములవాడ గంగరాజం, డాక్టర్ శ్రీను, శంకరయ్య, తిరుపతి, జాలెందర్, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల పర్వం

**ఓటర్లను నీడలా**

**వెంటాడిన ప్రలోభాలు**

**కొన్ని చోట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు**

**ఉత్సాహంగా ఓటింగ్ లో**

**పాల్గొన్న ఓటర్లు**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల పర్వం ముగిసింది. అడపాదడపా ఉద్రిక్తతలు, విమర్శల మధ్య ఓటరు నాడి స్పష్టంగా వినిపించింది. రికార్డు స్థాయిలో 86.23 శాతం పోలింగ్ నమోదు కావడం ఓటర్లలో పెరిగిన చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. అయితే, ఈ ఎన్నికలు కేవలం ఓటింగ్ శాతంతోనే కాకుండా, రాజకీయ వ్యూహాలు వినూత్న పాలన అంశాలు వార్తల్లో నిలిచాయి. సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో కనిపించే దానికంటే భిన్నంగా, వర్ధన్నపేటలో భారీగా పోలింగ్ నమోదు కావడం విశేషం. 86 శాతానికి పైగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు స్థానిక సమస్యలపై పట్టు పెంచుకున్న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది హరిత పోలింగ్ కేంద్రం. ప్లాస్టిక్ రహిత సమాజం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కేంద్రం అందరినీ ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ సత్యశారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్ స్వయంగా కేంద్రాన్ని సందర్శించి ఓటర్లను ప్రోత్సహించడం అధికారుల నిబద్ధతను చాటింది. మొదటిసారి ఓటు వేసిన వారికి పెన్ ఓటు రిస్ట్ బ్యాండ్ అందించడం ద్వారా ఓటింగ్‌ను ఒక సామాజిక బాధ్యతగా కాకుండా పండుగలా మలచడంలో యంత్రాంగం విజయం సాధించింది.

**ప్రలోభాలు..**

ఎన్నికల ప్రక్రియ ఒకవైపు పారదర్శకంగా సాగుతున్నా, మరోవైపు డబ్బుల పంపిణీ ఆరోపణలు నీడలా వెంటాడాయి. 3వ వార్డులో చోటుచేసుకున్న ఘర్షణలు రాజకీయ పార్టీల మధ్య ఉన్న పోటీ తీవ్రతను ప్రతిబింబించాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు చివరి నిమిషం వరకు ప్రయత్నించాయి. ఎన్నికల విధుల్లో భాగంగా శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, కొన్ని చోట్ల అత్యుత్సాహం ప్రదర్శించారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా 3వ వార్డులో బీజేపీ అభ్యర్థి కొండేటి సత్యం పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు ఉద్రిక్తతకు దారితీసింది. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# భక్తులకు సులభ దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

**- ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సులభ దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం ఇన్‌ఛాఇర్జ కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే, వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. విఐపి దర్శనాల కోసం చేసిన



ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్‌అండ్‌బి ఈఈ నరసింహ చారి, డిఈ శాంతయ్య, తహశీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టిపిఓ అన్సార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులున్నారు.

# సమ్మెకు సంపూర్ణ మద్దతు

వరంగల్ సిటి ఫిబ్రవరి11 ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులు పాల్గొనాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈసంపెల్లి సంజీవ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు పనికి తగ్గ వేతనం, సెలవులు,నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు.కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు.ఎంజిఎం సెంటర్ లో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికొండ బాబు హనుమకొండ జిల్లా అధ్యక్షులు కలకోట్ల జయరాం,వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్,నాయకులు జను అనిల్,బందెల రాజు బందెల కళ్యాణ వర్ధన్, ఆమంచ మల్లయ్య,పెద్ది రమేష్,రైతు నరేందర్, బానోతు ఈశ్వర్,బోరిగం రాజు,ఆలేటి రజనీకాంత్ చిట్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకుడు

మహాముత్తారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో బుధవారం వేల్పుల కమల సంవత్సరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేల్పుల కమల సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వార్డ్ మెంబర్ ఏనుగు మోనిక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పలుక ,బల్పం లేకుండా అమ్మలకు,బొమ్మలతో అక్షరాభ్యాసం

గీసుగొండ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్ )ఆధ్వర్యంలోగీసుగొండ మండలంలో నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులకు "అమ్మకు అక్షరమాల" అనే కార్య క్రమాన్ని చేపట్టి గ్రామ సంఘాల వివోఏలు,ప్రతినిధులు, వాలంటీర్ల ను సమన్వయం చేస్తూ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు విశేష కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా ఖీఅడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పి రమేష్ రెడ్డి , కొనాయమాకుల, మరియపురం, గ్రామాలను సందర్శించి అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచడం జరిగింది.అభ్యాసకులతో డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూఈ కార్యక్రమంలో బొమ్మలను గుర్తుపట్టడం ద్వారా అక్షరాలను గుర్తుంచుకునే పద్ధతి ద్వారా పాఠ్యపుస్తకాన్ని రూపకల్పన చేయడం జరిగిందని, అక్షరాలను అంకెలను ఎటువంటి పలుక బల్పం లేకుండానే మీరు సులభంగా బొమ్మలను గుర్తుపట్టి అక్షరాలను అంకెలను నేర్చుకోవచ్చని అన్నారు. ఈ విధానము ద్వారా 90 రోజులలో అభ్యాసకులు పూర్తిగా రాయడం, చదవడం నేర్చుకుంటారని, దీనికి సెర్ప్ సిబ్బంది ఏపీఎం,సీసీల సహకారంతో వాలంటీర్లను అభ్యాసకులకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ప్రతి గ్రామ సంఘంలో 60 మందిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీని ద్వారా నిరక్ష రాస్యులైన మహిళలందరు చదువు నేర్చుకోవచ్చని అన్నారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ఖీముక్కెర ఈశ్వర్ఖీమాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మరిన్ని అద్భుత ఫలితాలు రావడానికి ప్రతి ఇంట్లో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు చదువురాని తమ తల్లిదండ్రులకు వారేస్వయంగా అమ్మకు అక్షరమాల పాఠ్యాంశాల ద్వారా చదువు నేర్పించినచో అనుకున్న లక్ష్యాన్ని తొందరగా నెరవేర్చుకోవచ్చని అన్నారు.ఈ బృహత్తర కార్యక్రమములో పాలుపంచుకోవడానికి వాలంటీర్ గా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. సీఈఓ దివ్య దేవరాజన్ , జిల్లా సీఈవో, (డి ఆర్ డి ఓ) రామ్ రెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఎంతగానో కృషి చేస్తున్నారని, ఒక పైలెట్ ప్రాజెక్టుగా మహిళా సంఘ సభ్యులందరికి అక్షరాలను నేర్పించడం ద్వారా మరో అద్భుత విజయాన్ని గీసుగొండ నుండి అందించడానికి కంకణం కట్టుకున్నారని గ్రామ సంఘం వి ఓ ఏ లు, వివో ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దీక్షతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని ఏపిఎం ఈశ్వర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సురేశ్, నర్సయ్య, శ్రీలత సమైక్య ఓబి కొమ్మాలలో రాధిక, గీసుగొండ లో శారద, కొనాయమాకులలో శిల్ప, గ్రామాలలోని వివోఏలు కిరణ్, సాంబరాజు, జ్యోతి, సరస్వతి, రమ, గ్రామాలలోని అభ్యాసకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే అండర్17 రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి కోల శ్రీహర్ష ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు తెలిపారు. ఈ నెల 13వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే ఎస్జీఎఫ్ అండర్17 క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీహర్ష రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో తమ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని, ఇది విద్యార్థులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. అదే కళాశాలకు చెందిన మరో విద్యార్థి ఎర్రోజు తక్షిల్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్19 క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రస్తుతం పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రికెట్‌లో రాణించడం కళాశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మారిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి బి. భాస్కర్, క్లాస్ టీచర్ జయపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీహర్షను అభినందించారు.

# జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలకు రెండు రోజులు సెలవులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల లోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడనున్నందున, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాల మేరకు 12 మరియు 13 ఫిబ్రవరి 2026 తేదీలలో కళాశాలకు సెలవులు ప్రకటించబడినవి.అందువల్ల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు గమనించగలరు ఎస్ కె ఎన్ ఆర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ పేర్కొన్నారు.

# జూలపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:





కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం జూలపల్లి మండల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య బృందం 150 మందికి పైన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సెలవులకు సంబంధం లేకుండా 24 గంటలు వైద్య సేవలు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.కార్పొరేట్ హాస్పిటల్ లో సైతం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ,ఆరోగ్య భద్రత,ఈ హెచ్ ఎస్,ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు.ఈ శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,దాసరి శ్రీకాంత్,అజయ్,శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ పాటకుల అనూష,వార్డు సభ్యులు ఆవుల రాజు,పాటకుల జ్యోత్స్న,ఏదుల్ల కనకయ్య, బొంగాని వనిత,కార్యదర్శి లచ్చయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాఠకుల అనిల్,బొంగాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

### పోలింగ్ శాతం 69.21 నమోదు







**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ సాధారణ రెండవసారి ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని 26 వార్డులలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. వికలాంగులకు, వృద్ధులకు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్ చైర్ను ఏర్పాటు చేసి వారికి సహాయపడేందుకు మున్సిపల్ సిబ్బందిని నియమించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని స్వయంగా పరిశీలించారు. ఎన్నికల స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో శ్రీనివాస్ పట్టణంలోని పోలింగ్ బూత్ లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. మొత్తానికి అధికారుల సమన్వయంతో మున్సిపల్ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలో 46వేల 201 ఓటర్లు ఉండగా 31వేల 975 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 69.21 శాతం ఓటు నమోదు అయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చేపట్టారు. ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి నేత డాక్టర్ రఘు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తమ ఓటు హక్కును 24 వ వార్డులో వినియోగించు కున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట్ రమణారెడ్డి సోదరుడు తుమ్మల శ్రీనివాసరెడ్డి మండల పరిషత్ కార్యక్రమంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు గడ్డం రాజిరెడ్డి, ఇల్లెందుల కృష్ణమాచారి, నాంపల్లి మారుతి, కొండ్లేపు శ్రీనివాస్, రాజారాం తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ వైస్ చైర్మన్ లింబాద్రి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న మైలారపు లింబాద్రి తమ ఓటు హక్కును 17వ వార్డులో వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీనివాస్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో దివంగత మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి( దాము) సోదరుడు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తుమ్మల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి మెటుపల్లి కి వచ్చి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. వారి వెంట బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజారెడ్డి,నాంపల్లి మారుతి,కొండ్లెపు శ్రీనివాస్, అంగరి రాజారామ్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ములుగు మున్సిపల్ ఎన్నికలు

### బ్యాలెట్ బాక్సులకు కట్టుదిట్టమైన భద్రత.
### స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూప రింటెండెంట్ సుధీర్ రామనాథ్ కేకన్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఎస్పీ స్వయంగా ములుగు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఓటింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో కీలక ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు 24 గంటల పహారా ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో ముగిశాయి.

# ములుగు మున్సిపాలిటీలో పోలింగ్ శాతం 80.41

ములుగు ప్రభాత వార్త

ములుగు కొత్త మున్సిపాల్టీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 20 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 80.41 శాతం పోలింగ్ నమోదైంది. 20 వార్డులలో మొత్తం 13,963 ఓటర్లలో 11,227 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 5,878 మంది మహిళల ఓటర్లు, 5,349 పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మహాశక్తి

### కలెక్టర్ దివాకర టి.ఎస్.
### వార్డు-14 పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 14 పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని నిర్భయంగా ఓటు వేసి స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ సిబ్బందికి చూపించి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రభాతవార్త:

ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్.దివాకర బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ములుగు జిల్లా మున్సిపాలిటీకి మొదటి సారిగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సూర్య తండాలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము

### జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ.



**గీసుగొండ ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త .** సుగ్గొండ మండలం లోని సూర్యతండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఖిఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను స్థానిక సర్పంచ్ : బానోత్ రాఘవేంద్ర ప్రారంబించారు, ఈ శిబిరానికి ముఖ్య అతిధులుగా జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డా.మజ్జి బాలకృష్ణ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని అన్నారు . అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ అందు బాటులో ఉంది ఈ సదుపాయాలను రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మించుకోవాలని సూచించారు .జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి డాక్టర్ సంపత్ రావు హాజరై ఎదకు వచ్చిన ప్రతిపశువుకు మేలు జాతి వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించు కోవాలన్నారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ . గైనీ శ్రీనివాస్ కొమ్మాల , డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి గీసుగ్గోండ, డాక్టర్, పి.కిరణ్ కుమార్ పి వి సి ఖిలా వరంగల్, గార్లు పశువులకు వైద్య పరీక్షలు చేశారు,ఈ శిబిరంలో 64 పశువులు రాగా 21ఎదకు రాని 26దూడలకు నట్టల నివారణ మందులు 3 గర్భకోశ వ్యాధులు 8 చూడినిర్ధారణ 6 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంనకు పశుగనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ . యం డి జహంగీర్, ఉప సర్పంచ్ ఆంగోత్ రాధా, గోపాలమిత్రులు,లీదీ ఇస్మాయిల్ , లీదీ.అక్బర్, చందు, గ్రామ వార్డ్ మెంబర్లు,రైతు సోదరులు హాజరైనారు .

## మహిళా సంఘ భవనాలకు భూమి పూజ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్ల,తిప్పాపూర్ గ్రామాలలో మహిళా సంఘ భవనాలకు స్థానిక సర్పంచులు నేరెళ్ల విజయ్ గౌడ్, బొల్లవేణి మంజుల రమేష్ బుధవారం భూమిపూజ చేశారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఈజీఎస్ కింద ఒక్కొక్క భవనానికి10 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.వల్లంపట్లలో మహిళా సంఘ భవనానికి స్థలం దానంగా ఇచ్చిన స్వర్గీయ కట్ట సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామ మహిళలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని సర్పంచ్



విజయ్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,మండల సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య,మాజీ సర్పంచ్ అనసూయ,కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు,వి వో ఏ లు మహిళలు,పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రామాజీపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ సర్పంచ్ చొప్పరి భూమయ్య బుధవారం ప్రారంభించారు.కూలీలు పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బసవరాజు జనార్ధన్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. రెడ్డి సంఘం నూతన అధ్యక్షులు గా మహిమల మహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా గుర్రం ఎల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి గా చెక్కపెల్లి రాజురెడ్డి,క్యాషియర్ గా గుర్రం సతీష్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా మహిమల పటేల్ రెడ్డి,సోమిరెడ్డి సాయిరెడ్డి,గుర్రం యాదిరెడ్డి,మాసిని బాల్ రెడ్డి,కొండెటి కనుకరెడ్డి లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీమాట్లాడుతూ రెడ్డి సంఘం ఐక్యతకు,బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఎన్నికకు సహకరించిన రెడ్డి సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశానికి 100 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ప్రవేశం పొందేవారు ఈనెల 28 లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గడువులోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

## ఆర్థిక సాయం అందజేత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సాయిలి కిషన్ గౌడ్ ఇటీవల తాటి చెట్టు పైన మరణించగా బాధిత కుటుంబాన్ని లక్షీ మ్రపూర్ గౌడ సంఘం నాయకులు పరామర్శించి ఆ కుటుంబానికి 11 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా సాయం అందించి అండగా నిలిచిన లక్షీ మ్రపూర్ గౌడ సంఘం నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్షీ మ్రపూర్ గౌడ సంఘ అధ్యక్షులు నల్లగొండ ప్రవీణ్ గౌడ్,గ్రామ సర్పంచ్ నాయిని సాయికృష్ణ గౌడ్,రాజు గౌడ్,రవి గౌడ్ తదితరులు

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త






మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు

### .పోలింగ్ శాతం..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో!!39,942!!మంది పురుషులు, 42,011!!మంది మహిళా ఓటర్లు, 06!!ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580!!మంది పురుషులు, 21,279!!మంది మహిళా ఓటర్లు, 18!!ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది.జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.

అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580!!మంది పురుషులు, 21,279!!మంది మహిళా ఓటర్లు, 18!!ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది.జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోనిఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి అధికారులతో మాట్లాడారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా పోలింగ్

## జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



ధర్మపురి, జగిత్యాల, మెట్‌పెల్లి,కోరుట్ల మున్సిపల్ కేంద్రంల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని 5 మున్సిపాలిటీలలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాటు చేసిన సదుపాయాలు, పోలింగ్ సామగ్రి వినియోగం, బ్యాలెట్ యూనిట్లు మరియు కంట్రోల్ యూనిట్ల పనితీరును సమీక్షించారు. పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరు గురించి వివరాలు తెలుసుకుని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని, వృద్ధులు మరియు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చించి, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్ల గుర్తింపు ధృవీకరణ ప్రక్రియ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వెబ్‌కాస్టింగ్ వంటి ఏర్పాట్లపై కూడా ఆరా తీశారు. ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా లోని 5 మున్సిపాలిటీలలో పోలింగ్ సజావుగా కొనసాగుతోందని తెలిపారు.ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:


జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రశాంతంగా, కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ వివిధ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం



పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షి స్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ గారు భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థి తులు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచ నలు చేశారు.ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్, ఇన్స్పెక్టర్ లు కరుణాకర్, రవి, మరియు ఎస్. ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్డాడే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.బుధవారం జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో (జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్ పెల్లి, రాయికల్) జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.వివిధ మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రల్లో పోలింగ్ కేంద్రం లోపల ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్ర బయట ఓటర్ల రద్దీ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అలాగే పోలింగ్ జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు.రిపోర్ట్ లను సూచించిన సమయం ప్రకారం ప్రతి రెండు గంటలకు ఒకసారి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా నోడల్ అధికారులు కె. రాజ్ కుమార్, పి. నరేష్, కలెక్టరేట్ ఏవో హకీమ్, ఈ డి ఎం మమత, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పురాణిపేట హై స్కూల్‌లో ఎమ్మెల్సీ ఎల్. రమణ,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వర్‌రావు శిరీషలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.





## చిన్నారులకు ఐడీ కార్డులు అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని ఏగ్లాస్పూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఐడీ కార్డులను అంగన్‌వాడీ టీచర్ హసీనా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, అందుకుగాను అన్ని రకాల సౌకర్యాలను సమకూరుస్తుందని తెలిపారు. ఇక్కడ స్కూల్ టీచర్ మమత, యువకులు రాజు, వేంకటేష్, సతీష్, సంజీవ్, యాదగిరి, బానుప్రకాష్ తదితరులు ఉన్నారు.



# జగిత్యాల వార్త



## వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిశీలన

### -పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో (జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్ పెల్లి, రాయికల్) జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.వివిధ మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రల్లో పోలింగ్ కేంద్రం లోపల ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్ర బయట ఓటర్ల రద్దీ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అలాగే పోలింగ్ జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు.రిపోర్ట్ లను సూచించిన సమయం ప్రకారం ప్రతి రెండు గంటలకు ఒకసారి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి .జగిత్యాల పట్టణంలో 23 వార్డులో ఎస్ కే ఎన్ ఆర్ గౌట్ బాయ్స్ జూనియర్ కళాశాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన భార్య ముగ్గురు కుమారులు కోడళ్ళతో కలిసి ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## అంతర్గాం ఎల్లమ్మ పట్నాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బోనాలు, పట్నాల వేడుకలకు విశిష్ట స్థానం ఉందని,ఇవి గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సజావుగా మున్సిపల్ ఎన్నికలు

## కలెక్టర్ పమేలా సత్పతి
## వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ పర్యవేక్షణ
## కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందనీ కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల సరళని పర్యవేక్షి ంచారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ నుండి ఎన్నికల తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు.కరీంనగర్ రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ కార్యాలయం, జ్యోతినగర్ లోని ఎస్సార్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వారికి మొక్కలు అందజేశారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివేదికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్:**

రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లొకేషన్ లో ఉన్న పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సరళి పరిశీలన: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతున్న



నేపథ్యంలో అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్ ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి ంచారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ద్వారా అక్కడి పరిస్థితిని సమీక్షి ంచారు.

**కౌంటింగ్ కేంద్రం పరిశీలన:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఈనెల 13న జరిగే కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో నమోదు చేయాలన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.



# రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం

## రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు బ్రహ్మరథం
## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

*రామగిరి ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆయన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం, కరీంనగర్, కార్పొరేషన్లను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్పొరేటర్ గెల్పొంది ఆయా రెండు పీఠాలను హస్తగతం చేసుకుంటామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్, మంథని, పెద్దపల్లి అలాగే కరీంనగర్ జిల్లాలోని మొత్తం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓటు వేశారని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ హవా కొనసాగుతోందని పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన లో ప్రజలు ఆనందంగా ఉన్నారని అలాగే మా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం అయిందని అన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. నేడు తెలంగాణలోని ప్రతి ఒక్కరి కళ్ళలో కాంగ్రెస్ పాలనలో ఆనందం వెల్లివిరుస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, పేర పల్లి సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్, గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు సది, గరిగంటి కృష్ణ,బొడ్డు రవి, పిడుగు కవిత, రాచకొండ రజిత, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు , ఆడువాలా చంద్రయ్య తోపాటు నాయకులు పిడుగు శంకర్, మతిన్ ఖాన్ ఇక్బాల్, లల్లు, వడ్లకొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## క్రూర మృగం దాడిలో లేగ దూడ మృతి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గుర్తుతెలియని క్రూరమృగం దాడిలో పెసరి రాజాకృష్ణ అనే రైతుకు చెందిన పాడి లేగ దూడ మంగళవారం రోజున రాత్రి సమయంలో మృతి చెందినట్లు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే లేగ దూడను తన వ్యవసాయ పొలం వద్ద వాటి రక్షణ నిమిత్తం పశువుల పాక లో ఉంచి ఇంటికి వచ్చానని తెలిపాడు. తెల్లవారి వెళ్లి చూసే సరికి క్రూర మృగం లేగ దూడ శరీరంలోని కొన్ని భాగాలను మాత్రమే తిని చంపివేసిందని అంటున్నాడు. ఘటనకు సంబంధించిన వివరాలను అటవీశాఖ అధికారులకు తెలుపగా సెక్షన్ బీట్ ఆఫీసర్ సమీనా పర్వీన్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను రైతుని అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పాడి పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని వాటి రక్షణ నిమిత్తం కట్టుదిట్టమైన పశువుల పాకలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైతుకు తగిన నష్టపరిహారం వచ్చే విధంగా శాఖాపర సహకారం అందించనున్నట్లు వారు తెలిపారు.

## వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలోని గంగిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ యువజన నాయకుడు ముక్కెర లక్ష్మీ



సతీష్ దంపతుల కూతురు అనుకృతిక నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ , రామోడి శ్రీనివాస్ రెడ్డి, గసగంటి సంపత్, గుడాల మహేందర్, కొంద్ర సురేష్, పులి రాజు, మండల కాంగ్రెస్ పాల్గొన్నారు.

## దేవుని తండా శివారులో మేకలపై చిరుత దాడి

*చందుర్తి ప్రభాతవా చందుర్తి*

మండలం దేవునితండాశివారులోని అటవీ ప్రాంతంలో మేకలపై చిరుత పులి బుధవారం దాడి చేసింది, స్థానికుల కథనం ప్రకారం ....మండలంలోని దేవుని తండాకు చెందిన నూనవత్ గోపాల్ కు చెందిన మేకలపై చిరుత పులి దాడి చేసింది. ఈ దాడిలో ఓ మేకను తినగా, మరో రెండు మేకలను గాయపర్చిందని గోపాల్ వాపోయారు.. చిరుదాడిలో గాయపడిన మేక విలువ సుమారు రూ22వేల వరకుఉంటుందని బాధితుడు వాపోయాడు. కాగా ఈ సంఘటనపై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తండావాసులు తెలిపారు. చిరుత పులి సంచారంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



# హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ప్రశాంతంగా పోలింగ్

**- హుజూరాబాద్‌లో 81.47 శాతం**

**- జమ్మికుంటలో 79.81 శాతం**

*జమ్మికుంట/హుజూరాబాద్ ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్ల మధ్య రెండు పట్టణలలో మున్సిపల్ ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. హుజూరాబాద్ మున్సిపాలిటీలో 81.47 శాతం పోలింగ్ నమోదు కాగా, జమ్మికుంట మున్సిపాలిటీలో 79.81 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారుల వెల్లడించారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. 5 గంటల ప్రాంతంలో సమయం గడిచినప్పటికీ అప్పటికే ఓటు వేయడానికి క్యూ లైన్‌లలో ఉన్న ఓటర్లను ఓటు వేయడానికి ఎన్నికల అధికారులు అనుమతించారు. హుజూరాబాద్‌లో 30 వార్డులకు 60 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా, జమ్మికుంటలో 30 వార్డులకు గాను 60 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటల సమయానికి బయట ఉన్నవారు లోపలికి రాకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో గేట్లు మూసివేసారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే రెండు పట్టణలలో ఓటర్లు నెమ్మ నెమ్మదిగా వస్తూ ఓటు హక్కును వినియోగించుకుని వెళ్లిపోయారు. ఉదయం పది గంటల నుండి 1 గంట వరకు జనం ఓటు వేయడానికి భారీగా తరలివచ్చారు. ఆ తదుపరి రెండు గంటల పాటు పోలింగ్ మందకోడిగా కోనసాగింది. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణలలో ఓటు వేయడానికి 90 సంవత్సరాలు దాటిన వృద్ధులు, నడవడానికి అచైతనైన చేతకానివారు, ఆసుపత్రిలలో చావు బ్రతుకుల మధ్య ఉండి, ఆక్సిజన్ సిలిండ్ ముక్కులో పెట్టుకోని హుజూరాబాద్ పోలింగ్ కేంద్రానికి వచ్చిన వృద్ధురాలిని ఓటు హక్కు వినియోగించుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. హుజూరాబాద్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకలభరణం కృష్ణమోహన్, కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంగడీ కృష్ణ రెడ్డి, 95 సంవత్సరాలు దాటిన మాజీ ప్రిన్సిపాల్ వీరయ్య ఓటు హక్కును వినియోగించున్న వారిలో ఉన్నారు. సాయంత్రం 3:30 గంటలన 5 గంటల వరకు వ్యవసాయ పనులకు, ఇతరతర పనులకు వెళ్లిన వారు పోలింగ్ కేంద్రాలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఏక్కడ కూడా 120 బూత్‌లలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూరాబాద్, జమ్మికుంట ఎన్నికల అధికారులు మహ్మద్ హయాజ్, ముసాబ్ హమేద్‌లు కట్టుదీట్టమైన చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూరాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో నాలుగురు సిఐలు, ఆరుగు ఎస్సైలు, 300 మంది పోలీస్ సిబ్బంది గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. 7 గంటల వరకు పోలింగ్ కేంద్రాల నుండి ఎన్నికల అధికారులు రెండు పట్టణలలో గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్ల మధ్య, హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌లకు, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సులను తరలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, హుజూరాబాద్ ఏసీపీ మాధవి వెల్లడించారు.

**– ఓటు వేయడానికి నోచుకోని నేతలు**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో గత 15 రోజులుగా ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, హుజూరాబాద్ బీఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణోబాబులు గల్లీ గల్లీలో కార్నర్ మీటింగ్‌లో, బహిరంగ సభలో నిర్వహించి, వారు బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి, ఈ నేతలంత వీరోచిత పోరాటం చేశారు. నూటికి నూరు శాతం ప్రజలు తమ ఓటును వినియోగించుకోవాలని రెండు మున్సిపాలిటీల ప్రజలకు విజ్ఞప్తులు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజూరాబాద్, జమ్మికుంటలో ఓటు హక్కు లేకపోగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నియోజకవర్గంలోని వీణవంక గ్రామంలో ఓటు హక్కు ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒడితల ప్రణోబాబుకు తన స్వగ్రామం సింగాపూర్ గ్రామంలో ఉంది. దీనితో ఓట్లు వేయలాని అష్టకష్టలు ఈ నేతలకు రెండు మున్సిపాలిటీలలో ఓటు వేసుకునే అవకాశం లేకపోవడం కోసమెరుపు.










# ఓటు వేసిన బ్యాలెట్ పాత్రం సామాజిక మధ్యమలలో వైరల్

*జమ్మికుంట/హుజూరాబాద్ ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనది, రహస్యమైనది పూరితమైనది, ఏ పౌరుడు ఎవరికి ఓటు వేస్తాడో..? అతని హృదయానికి మాత్రమే తెలుసు. ఈ ఓటును సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు గల్లి నుండి ఢిల్లీ వరకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తుంటారు. అలాంటిది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓటు వేసిన బ్యాలెట్ పాత్రం ఫోటో తీసి సామాజిక మధ్యమలతో వైరల్ చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటి పరిధిలో బుధవారం జరిగిన ఎన్నికలలో 2వ వార్డులో చోటు చేసుకోంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర, జిల్లా ఎన్నికల యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు, సీసీ కెమెరాల మధ్య వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసినప్పటికీ ఉదయం హుజూరాబాద్‌లో 2వ వార్డు బూత్ ఓటు వెయడానికి వచ్చిన ఓ ప్రభుద్దుడు జాతీయ పార్టీ గుర్తుపై ఓటు వేసి, దానిని సెల్ ఫోన్‌తో ఫోటో తీసిన అనంతరం సామాజిక మధ్యమలలో వైరల్ చేయడంతో పోలింగ్ అధికారుల యొక్క నిర్లక్ష్యం, నిర్లితత్త బట్టబయిలు అయింది. ఈ సంఘటనపై ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లను చివరికి మీడియా వారిని సైతం సెల్ ఫోన్‌లను లోనికి అనుమతించని అధికారులు ఈ ఓటు వేసిన వ్యక్తి సెల్ ఫోన్ లోపలికి తీసుకెళ్లాడాని? హుజూరాబాద్ పట్టణ ప్రజలు ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. పోలింగ్ స్టేషన్ లోపలికి కెమెరాలు, సెల్‌ఫోన్‌లు, ఇతర




వస్తువులు బ్యాగులు, హ్యాండ్‌బ్యాగులు లోనికి తీసుకువెళ్లద్దని నిబంధనలు ఉన్నప్పటికి, అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటీకి, బ్యాలెట్ పేపర్ ఎలా వచ్చింది అనే కోణంలో హుజూరాబాద్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. పోలీంగ్ బూత్ అధికారి ఫిర్యాదు మేరకు హుజూరాబాద్ పోలీసులు, అధికారులు విచారణ జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇది అధికారుల నిర్లక్ష్యం అని పట్టణ ప్రజలు ఆసహానం వ్యక్తం చేస్తున్నారు.

## హుజూరాబాద్ వార్త



# మృతువు ఓడిలో కన్నతల్లి..

**సామాజిక బాధ్యతగా ఓటును వినియోగించుకున్న తనయుడు**

*జమ్మికుంట/హుజూరాబాద్ ప్రభాతవార్త:*

నవమాసలు మోసి, పెంచి, పెద్దచేసిన తల్లి మృత్యువత పడగ పుట్టేడు దుఖ:ంలో ఉన్న ఆ కుటుంబం రాజ్యాంగం కలిపించిన ఓటు హక్కును సామాజిక బాధ్యతగా పరిగణించి, వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఓ తనయుడు తల్లి మృతదేహం ఇంటి ముందు ఉండగానే ఆ సమీపనే ఉన్న పోలీంగ్ కేంద్రానికి వెళ్లి ఓటును వినియోగించుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల 18వ వార్డులో





చోటుచేసుకుంది. పూర్తి వివరాలోకి వెళితే బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతుండగా జమ్మికుంట మున్సిపాలిటీలో తెల్లవారుతే ఎన్నికలు ఉండగా మంగళవారం రాత్రి రాజ్‌బీ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మృత్యు వార్తను అందుకున్న కుటుంబీకులు, బంధువుల హుటహుటిన కొత్తపెల్లికి చెరుకున్నారు. ఉదయం పది గంటల ప్రాంతంలో మృతురాలు రాజ్‌బీ తనయుడు ఎండీ. ఈస్మయిల్, ఇద్దరు మహిళలు పుట్టెడు దుఖ:న్ని కడుపులో పెట్టుకొని, తల్లి చనిపోయిన బాధను దిగమింగుకుని, కొత్తపెల్లిలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రానికి వచ్చి బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న సంఘటన ఆ ప్రాంతంలో పలువురుని కంటతడి పెట్టించింది. రాజ్యాంగం కల్పించిన స్పూర్తితో ఆ యువకుడు, వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును ఉపయోగించుకోవడం పట్ల పలువురు అభినదంనలు తెలిపారు. వారి తల్లిగారి మృతికి నివాళులు అర్పించారు. ఏది ఏమైనప్పటికీ భారత గడ్డపై పుట్టిన ప్రతీ భారతీయుడు ఓటు హక్కును సదిన్వియోగం చేసుకోవాల్సిందే.

# విజయనగరంలో పెట్రోల్ బంక్ పై దాడికేసులో ఆరుగురు అరెస్టు

**మణుగూరు సీఐ పాటి నాగ బాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:*

మణుగూరు మండలం లోని విజయనగరం గ్రామం లో జీ సీ సీ పెట్రోల్ బంక్ పై దాడి చేసిన కేసులో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు బుధవారం మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు. మణుగూరు సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 8న తేదీ రాత్రి కొందరు వ్యక్తులు మణుగూరు మండలం లోని రామానుజవరం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సహకార సంస్థ పెట్రోల్ బంకును ధ్వసం చేయగా బంక్ మేనేజర్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మణుగూరు డిఎస్పీ వి. రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ ఘటనపై విచారణ జరిపి ఏ1గా పాయం ధనిఅన్వేష్, ఏ2 గనిబోయిన సాత్విక్, ఏ3 తాటి సాగర్, ఏ4 కంటెం భాస్కర్, ఏ5 గనిబోయిన నగేష్, ఏ6 కూరం వంశీ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సీపీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్టీపీసీ ప్రభుత్వ హైస్కూల్, టీటీఎస్ ప్రాంతాలతో పాటు మంచిర్యాల పట్టణంలోని ఆర్బీహెచ్‌వీ, క్రిస్ట్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడ జరుగుతున్న పోలింగ్ సరళిని, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రం వద్ద ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగుతోందో లేదో అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్, ఓటర్లకు కల్పించిన క్యూలైన్లు, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను స్వయంగా తనిఖీ చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఓటర్లకు సూచించారు. ఈపర్యటనలో సీపీ వెంట మంచి ర్యాల డీసీపీ ఎ. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్, ఇన్ స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎనీ టపీసీ ఎసఐ ఉదయ్ కిరణ్ ఉన్నారు.



బందో బస్తు ఏర్పా ట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసిన కమిషనర్, పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను అత్యంత భద్రతతో స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చే వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశిం చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిరక్ష ్యం వహించకూడదని, ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.

# రామగుండంలో ఓట్ల లెక్కింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### పర్యవేక్షణ అధికారి వేణుగోపాల్ రెడ్డి పరిశీలన



**గోదావరిఖని–ప్రభాతవార్త:** రామగుండం, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణ అధికారి, పురపాలక పరిపాలనా శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి బుధవారం రామగుండం నగరాన్ని సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేసిన సన్నాహక చర్యలను వివరించారు. ముఖ్యంగా ఎలక్షన్ మెటీరియల్ రిసెప్షన్ కౌంటర్ వద్ద చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బందికి కేటాయించిన బాధ్యతలు, భద్రతా చర్యల గురించి వివరించారు. అనంతరం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సెయింట్ కేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన వేణుగోపాల్ రెడ్డి అక్కడి వసతులు, ఓటర్ల సౌక ర్యాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసి, కౌంటింగ్ హాళ్లు, టేబుళ్ల అమరిక, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో చర్చిం చారు. ఎన్నికల ప్రక్రియ పారద ర్శకంగా, ప్రశాంత వాతావర ణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సంబంధిత అధికారులకు తగిన మార్గద ర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. రామన్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

**(సుల్తానాబాద్,) కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావర ణంలో కొనసాగాయి అధికారులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా చర్యలు చేప ట్టారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు ఉదయం కాస్త మందకొడిగా సాగిన అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపడంతో మధ్యాహ్నం వరకు కాస్త మెరుగుపడింది ఐదు గంటల వరకు మున్సిపల్ లోని 15 వార్డుల ప్రజలు 30 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ లో మొత్తం ఓటర్లు 16824 మంది ఉండగా పురుషులు 6692, స్త్రీలు 7023, ట్రాంజెండర్ 1 మొత్తం పోలైన ఓట్లు 13716 కాగా 81.52 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన







భద్రతా ఏర్పాట్లు పోలీసులు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు పోలీసులు విధులు నిర్వహించారు. దివ్యాంగులకు సేవలందించిన సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధులు దివ్యాంగులకు మున్సిపల్ సిబ్బంది సేవలు అందించి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించారు.



# కన్నుల పండువగా శ్రీ నాగుల మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

### భక్తిశ్రద్ధలతో స్వామివారికి మొక్కులు

### శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలతో హోరెత్తిన గ్రామం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో బుధవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ నాగుల మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి కత్తెర్ల రాజయ్య లు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు వీరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డీజే పాటలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి, శ్రీ నాగుల మల్లికార్జున స్వామి ఆలయం వద్దకు చేరుకొని బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కత్తెర్ల లక్ష్మణ్ యాదవ్, కాల్వ మల్లేశం, మారం మల్లేశం, తమ్మనవేణి పోశాలు, రాజయ్య, కత్తెర్ల శ్రీనివాస్, రాజయ్య, తమ్మనవేణి సదయ్య, సందనవేని చంద్రయ్య, శ్రీనివాస్, వార్డు సభ్యులు మడ్డి నరేష్, మేకల శంకర్, గుజ్జేటి శేఖర్, సంగెం వేణుగోపాల్, యాదవ సంఘ సభ్యులు, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.






## కేడీసీసీబి ఆధ్వర్యంలో కేవైసీ, ఋణాలపై అవగాహన.

**ఓదెల, ప్రభాతవార్త:**




ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి., కరీంనగర్ జాతీయస్థాయిలో గత 8 సంవత్సరాల నుండి ఉత్తమ బ్యాంకుగా అవార్డులు అందుకుంటున్న మన బ్యాంకు శాఖలలో డిపాజిట్ చేయండి అధిక వడ్డీ పొందాలని పోత్కపల్లి బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి పేర్కొన్నారు ఈ సందర్భంగా కే డి సి సి బి పోకపల్లి బ్రాంచ్ ముందు ఖాతదాలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ రైతులకు క్రాప్ లోన్లు, పాడి పశువుల పెంపకం, గొర్రెల పెంపకం, ట్రాక్టర్, హార్వెస్టర్, జెసిబి, బోర్వెల్ బావి తవ్వకాలపై, ఉన్నత విద్య, వ్యాపార, గృహ , వాహన, కోళ్ల పెంపకం పై, మాటిగేజి ఋణములు అవసరం ఉన్నవారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చి బ్యాంకు ద్వారా ఋణాలు తీసుకోవాలని అదేవిధంగా ఫిక్స్డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పొందాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి రామినేని కుమారస్వామి ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్ రైతులు ప్రజలు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంకేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. బుధవారం మంథని, రామగిరి, గోదావరిఖని వన్ టౌన్ మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ మరియు ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీసీపీ పేర్కొన్నారు. . పోలింగ్ ముగిసి బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చే వరకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంట గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, రామగుండం సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మహబూ బాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**మెజారిటీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే**

చొప్పదండి ప్రభాతవార్త,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని 10వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చొప్పదండి మున్సిపాలిటీని అధిక మెజారిటీతో కైవసం చేసుకోబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని జోష్యం చెప్పారు. చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు. చొప్పదండి పురపాలక సంఘాన్ని ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతానని అన్నారు అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన మిత్రుడు గుండెపోటుతో మృతి చెందడంతో స్నేహితులంతా చేయూతను అందించి ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించారు ఈ మేరకు 1995 96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూదరి సత్యనారాయణ ధర్మారం మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో నివాసం ఉంటున్నారు గత కొద్ది రోజుల కిందట ఆయన గుండెపోటుతో మృతిచెందగా పదో తరగతి స్నేహితులందరూ ఆ కుటుంబానికి అండగా నిలిచి పదివేల నగదు తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ సందర్భంగా స్నేహితుని చిత్రపటానికి పూలమాలలు అర్పించి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ తరగతి స్నేహితులు గుండేటి శ్రీనివాస్ పిరిశెట్టి కొమురయ్య మహమ్మద్ ముస్తఫా శేఖర్ లక్ష్మీ మ్నారాయణ లక్ష్మణ్ జగన్ అంజయ్య శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యంపేటలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల జాతర

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యం పేట కొండగట్టు లోని శ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవంలో భాగంగా బుధవారం చివరి రోజు బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలతో తరలివచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మకు సమర్పించారు, స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు, కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై శ్రీ రేణుక ఎల్లమ్మ ను దర్శించుకున్నారు, ముత్యంపేట గీత కార్మిక సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు టీ షర్ట్లు పంపిణీ

బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా బుధవారం బయ్యారం గాంధీ సెంటర్ క్రీడామైదానంలో కత్తి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు బయ్యారం ఐదవ వార్డు సభ్యుడు కత్తి రమేష్‌రాజా బయ్యారం స్పోర్ట్స్ టీం సభ్యులందరికి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. గుడిసె దామోదర్, బచ్చల సాయి, గండు విజయ్, మండ నవీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బివిజిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:




బివిజిరామ్‌జి చట్టంతో పాటు జాతీయ విత్తన బిల్లు 2025, కేంద్ర విద్యుత్ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య డిమాండ్ చేశారు. బుధవారం సంఘం మండల అధ్యక్షుడు మానియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు నష్టం కలిగించే విధంగా జిరామ్‌జి చట్టాన్ని తీసుకొచ్చిందని దీని వలన కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని గతంలో ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం-2005ను కొనసాగించాలని జాతీయ విత్తన సవరణ ముసాయిదా బిల్లును, కేంద్ర విద్యుత్ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు కార్మిక విధానాలను ఇప్పటికైనా విడనాడాలని లేనియెడల బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు దేశవ్యాప్త రైతు కూలీలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, సక్రు, వీరభద్రం, మల్లేష్, మనోహర్, రాందాస్, భద్రాజి, సర్వయ్య, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తన కూతురును 20వ వార్డులో బరిలో దించగా తమ ఓటు హక్కు 21వ వార్డులో ఉండడంతో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా గద్దె రవి తన సతీమణి గద్దె నీరజారాణి 35వ వార్డులో పోటీచేయగా గద్దె రవి ఓటు 21వ వార్డులో ఉండడంతో అక్కడే వినియోగించుకున్నారు.



## భూతగాదాలో ఒకరి మృతి

గార్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:

భూతగాదాలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గార్ల మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మృతుని భార్య షేక్ రేష్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7వ తేదీన తన భర్త షేక్ అబ్బాస్, మామ షేక్ ఖాసీం, ఆడపడుచుల మధ్య జరిగిన ఇంటి స్థలం వివాదంలో తన భర్తకు తలపై బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతుని బార్య రేష్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికుమార్ తెలిపారు.

చొప్పదండి వార్త



## ప్రమాదవశాత్తు విద్యుత్ వాటర్ హీటర్ తో షాక్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలం మల్లన్న పేట గ్రామానికి చెందిన పి విజయ(54) నీళ్ల వేడి చేసే క్రమంలో విద్యుత్ వాటర్ హీటర్ షాక్ రావడంతో ఒక్క సారిగా కుప్పకూలిపోయింది గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించగా ఈఎంటి ఎలగందుల తిరుపతి, పైలట్ ఖాతా సంపత్ లు ఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక చికిత్స అందించి హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పుర ఎన్నికలలో ఎన్ సి సి సేవలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో నిర్వహించిన పురపాలక సంఘం ఎన్నికలలో ఎన్ సి సి కాడేట్లు తమ సేవలను అందించారు చొప్పదండి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హరికిషన్ ఉప్పునపల్లి బాలుర ఉన్నత పాఠశాల వినాధారి విద్యాలయం గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్ సి సి కాడేట్లు వృద్ధులను వీల్ చైర్ పై తీసుకొని వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకునేలా సేవలను అందించారు వృద్ధాప్యంలో ఉన్నవారికి చేయూతను అందించారు వారందించే సేవలు ప్రత్యేక ఆకర్షణగా పలువురికి తోచాయ్

## వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్డీవో

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికలలో పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య వృద్ధాప్యంలో ఉన్న తన తల్లితోపాటు ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిని చేత పట్టుకొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు తీసుకొని వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణంతో ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సూచించారు ఓటు సమాజంలో చాలా విలువైన దానిని ఎవరు కూడా నిరక్ష్యంల్లో చేయవద్దని సూచించారు వృద్ధాప్యంలో ఉన్నవారికి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు వీటిని వినియోగించుకోవాలని సూచించారు

## ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్, సి పి

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికల లో భాగంగా ఓటింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలం పరిశీలించారు ఈ మేరకు పోలింగ్ నిర్వహిస్తున్న కేంద్రాలను చేరుకొని ఓటింగ్ సరళిని స్థానిక ప్రాంతాలను చూసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు

# వేములవాడలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ 77.80శాతం

## - ఓటు హక్కును వినియోగించుకున్న 31,803 మంది ఓటర్లు





**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు హోరాహోరీగా జరిగిన ప్రచారంలో ప్రధాన పార్టీలు రసవత్తరమైన ప్రచారం చేసి బరిలోకి దిగారు. అధికార పార్టీకి ధీటుగా బిజెపి, బిఆర్ఎస్‌లు అభ్యర్థులను బరిలోకి దింపి గట్టి పోటీ ఇచ్చారు. నువ్వా నేనా అనే సైతంలో ప్రచారం జరిగింది. బుధవారం ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల సరళి ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కొనసాగింది. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం వరకు 60శాతం దాటింది. పోలింగ్ ముగిసే సమయానికి 77శాతం ఓటింగ్ జరిగింది. 28 వార్డులకు 53 కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. 28 వార్డులకు గాను 40వేల పైచిలుకు ఓటర్లు ఉండగా, మొత్తం 31,803 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 14,742 మంది, 17,055 మంది మహిళలు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పురుషుల కంటే మహిళలే ఎక్కువ శాతం ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. కాగా వేములవాడకు చెందిన పలువురు ముఖ్యులు తమ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కౌంటింగ్ 13వ తేదీ ఉదయం ప్రారంభమై సాయంత్రంలోగా ముగియనుంది. అభ్యర్థుల భవిష్యత్ అంతా బ్యాలెట్ బాక్స్‌లో నిక్షిప్తమై ఉంది.




## వేములవాడ రాజన్న సన్నిధిలో డిజిటల్ విప్లవం

### భక్తుల కోసం వాట్సప్ చాట్‌బోట్ సేవలు ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు అవసరమైన సమాచారాన్ని అరచేతిలోకి తీసుకు వచ్చే ఉద్దేశంతో సరికొత్త వాట్సప్ చాట్ బోట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆలయ ఈవో రమాదేవి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. సర్వీసెస్ ఇన్ జస్ట్ ఏ ఫ్యూ క్లిక్స్ అనే నినాదంతో రూపొందించిన ఈ డిజిటల్ విధానం ద్వారా భక్తులు ఎక్కడి నుండైనా ఆలయ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ సేవలను పొందాలనుకునే భక్తులు తమ మొబైల్ నుంచి 8736936969 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అని సందేశం పంపాలి లేదా ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇలా చేయగానే భక్తులకు ఒక మెనూ కనిపిస్తుంది. అందులో దర్శనం, సేవల సమయాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నప్రసాదం, రవాణా, ఆసుపత్రి, కల్యాణ కట్ట వంటి వివిధ విభాగాలకు సంబంధించిన సంఖ్య (1 నుంచి 12 వరకు) టైప్ చేస్తే చాలా, వెంటనే పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. ఈ సాంకేతిక విప్లవం ద్వారా భక్తులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని అధికారులు వెల్లడించారు. ఆత్రేయ ఇన్ఫోటెక్ సాంకేతిక సహకారంతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు, ఇతర అధికారులు పాల్గొ,ఇ ఈ డిజిటల్ సేవలు భక్తులకు ఎంతో ఉపయోగకరమవుతాయని ఆకాంక్షించారు.

## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారి యశ్వర్ధన్ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక ఆధ్వర్యంలో చిన్నారి యశ్వర్ధన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడు కలను, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, చిన్నారుల, గర్భవతుల, బాలింతల సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాలు పనిచేయడం జరుగుతున్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యా యురాలు న్యాత పద్మ,ఆశా కార్యకర్త వసంత బాబు తల్లిదండ్రులు చందు, శర్వాణి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సైన్స్‌లో బాలికలు రాణించాలి

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విజ్ఞాన శాస్త్రంలో బాలికల అంతర్జాతీయ దినో త్సవం నిర్వహిం చారు. సైన్స్ రంగాలలో స్ఫూర్తిదా యకమైన మహిళల వేషా ధారణ ద్వారా వారి గొప్ప తనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు రజిత మాట్లా డుతూ భారత సంతతి మహిళా వ్యోమగాములు కల్పనా చావ్లా, సునీత విలియమ్స్, అదేవిధంగా మహిళా డాక్టర్లు, ఇంజనీర్ల విజయాలను వివరించారు. సమాజ ప్రగతిలో విజ్ఞాన శాస్త్రం కీలకమైనదని,దేశ ప్రగతి శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధిపైన ఆధారపడి ఉంటుందన్నారు. బాలికలు విద్య ద్వారా విజ్ఞాన శాస్త్ర ఫలాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలన్నారు. విజ్ఞాన శాస్త్రంలో బాలులతో సమానంగా బాలికలు ఇంజనీరింగ్, వైద్యశాస్త్రం, అంతరిక్ష పరిశోధన, సాంకేతిక రంగాలలో రాణించాలన్నారు. విద్యార్థులు బాల్య దశ నుంచి సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని తార్కికంగా ఆలోచించాలన్నారు.బాలికలు సైన్స్ విద్యను అభ్యసిస్తే భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయన్నారు. అప్పుడే దేశం అభివృద్ధి వైపు వెళుతుందని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్,తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుత దాడులు..

### మర్తనపేటలో వరుసగా రెండోసారి చిరుత దాడి

### బెంబేలేత్తుతున్న స్థానికులు

### చింతగుండు చెరువు వద్ద ఆవాసం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** చిరుతపులి వరుస దాడులు చేయడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని మర్తనపేట గ్రామంలో రెండు రోజులుగా మేకల మందపై దాడులు చేయడంతో కాపారులతో పాటు గ్రామస్తులు బెంబేలేత్తుతున్నారు. మూడు రోజుల క్రిత్రం మరిమడ్ల గ్రామంలో ఊరపందిపై దాడి చేసిన ఘటన మరువకుముందే మర్తనపేటలో చిరుత వరుసగా దాడి చేయడం కలకలరేపుతుంది. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గ్రామంలోనే చిరుతపులి సంచరిస్తూ మేకల మందపై దాడులు చేస్తున్న దానిని పట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు చోద్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ శివారులోని చింతగుండు చెరువు ప్రాంతంలో ఆవాసంగా ఏర్పాటు చేసుకుని చిరుత మంగళవారం ఏగుర్ల రమేష్, ఏస కనుకయ్యల మేకల మందపై దాడి చేసి రెండు మేకల సంహరించింది. దీంతో మేకలను మేపేందుకు గ్రామశివారులో వెళ్లేందుకు కాపారులు జంకుతున్నారు. ఇకనైనా ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి చిరుత బారినుండి మేకల కాపారులతో పాటు స్థానికులను రక్షి ంచాలని కోరుతున్నారు.

## జగిత్యాల లోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలకు రెండు రోజులు సెలవులు

### -ఎస్కే ఎన్‌ఆర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**



జగిత్యాల లోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడనున్నందున, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆదేశాల మేరకు 12 మరియు 13 ఫిబ్రవరి 2026 తేదీలలో కళాశాలకు సెలవులు ప్రకటించబడినవి.అందువల్ల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు గమనించగలరని బుధవారం ఒక ప్రకటనలో ఎన్ఎస్ కె ఎన్ ఆర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ పేర్కొన్నారు.

## బంగారు పతకం సాధించిన రంజిత్ దత్త

**గీసుగొండ ప్రభాతవార్త**

సీఎం కప్ జిల్లాస్థాయి స్కేటింగ్ క్రీడలో అండర్ 14 లో పాల్గొని ప్రతిభ చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థి కొత్తపెల్లి రంజిత్.ఈ విద్యార్థి వరంగల్ లోని 16 వ డివిజన్ ధర్మారం గ్రామం. ఈ విద్యార్థి ఉమా ప్రభాకర్ల పెద్ద కుమారుడు శ్రీ చైతన్య హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు.ఇతనికి చిన్నప్పటి నుండి స్కేటింగ్ క్రీడపై అత్యధిక మక్కువ ఉండేది. ఆ ఇష్టమే ఈరోజు జిల్లాస్థా యి క్రీడలో ప్రథమ బహుమతి పొంది బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడానికి దోహద పడింది.ఈ పథకాన్ని డి.ఎస్.డి.ఓ అనిల్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

## ఒత్తిడిని జయిస్తేనే ఉన్నత భవిష్యత్తు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

విద్యార్థులు సానుకూల ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యాలను సాధించగలరని మోటివేషనల్ స్పీకర్ కాజాంపురం దామోదర్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభను గుర్తించి నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ చదువుతోపాటు విలువలు, వ్యక్తిత్వవికాసం అవసరమన్నారు. ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

## సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 62మంది యువ విద్యార్థినులను సురక్షితమైన విజయవంతమైన భవిష్యత్తుకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్‌పై మూడు వారాల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ, అలాగే డాక్టర్ ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, అదనపు కంట్రోలర్, కాకతీయ విశ్వవిద్యాలయం హాజరయ్యారు. గౌరవ అతిథులుగా షేక్ పాషా, సీనియర్ మేనేజర్, ఐసెట్ అకాడమీ, శ్రీ బోధిసత్వ కుందు, ట్రైనర్ పాల్గొన్నారు. వారు నేటి డిజిటల్ ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎం.రేఖశ్రీ, డి.భాగ్యలక్ష్మి, డా.పి.సంతోష్ కుమార్ సమన్వయం చేస్తున్నారు.

# శిధిలావస్థలో ఉన్న కల్వర్టులకు వెంటనే మరమ్మతులు

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త:



శిథిలావస్థలో ఉన్న ఎస్సారెస్పీ కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోగల రాజాపూర్ గ్రామంలోకి వెళ్లే రహదారిలో గల ఎస్సారెస్పీ కాలువపై గల కల్వర్టు పూర్తిగా చెడిపోయి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కెనాల్ లో పడి పలువురికి గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని గుండారం ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కెనాల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. దీంతో ఇరిగేషన్ ఈ ఈ బలరామయ్యకు అప్పటికప్పుడే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి దీనికి అయ్యే ఖర్చు అంచనాలు వేసి వివరాలను వెంటనే పంపించాలని ఫోన్ ద్వారా సూచించారు. అలాగే రాజాపూర్ వద్ద మరియు గుండారం రిజర్వాయర్ వెళ్లే దారిలో శ్రీ సమ్మక్క సారమ్మ గద్దెల వద్ద గల కెనాల్ పై గల కల్వర్టు దీంతోపాటు రాజేంద్రనగర్ ఐకెపి సెంటర్ వద్ కెనాల్ పైన కల్వర్టు పూర్తిగా చెడిపోయి ప్రమాదకరంగా మారిందని వీటికి వెంటనే ఎస్టిమేట్ చేసి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,గుండారం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు ,అడవాల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి, పిడుగు శంకర్, ఎల్ఐసి సదయ్య, వడ్లకొండ శంకర్ ,ఆకుల రాజయ్య, సయ్యద్ ఇగ్మాల్, వి ఎస్ ఎస్ రాజేష్,నగునూరి నరసయ్య గౌడ్, తోపాటు పలువురు ఉన్నారు.

## హరిపురంలో రైతులకు, కూలీలకు భద్రతా చర్యలపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో బుధవారం ఆర్.ఏ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు, వ్యవసాయ కూలీలకు భద్రతా చర్యలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ సింగనవేన రాజశేఖర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో పనిచేసే కూలీల ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. రైతులు తమ వద్ద పనిచేస్తున్న కూలీల వివరాలను, వారికి ఇచ్చే జీతభత్యాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. పొలాల్లో పనుల సమయంలో రైతులు, కూలీలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రత పరికరాలు (పిపిఈ) కిట్టు ధరించాలని, అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. పురుగుమందుల డబ్బాలను ఉపయోగించిన తర్వాత వాటిని ఇష్టానుసారంగా వదిలేయకుండా విచ్ఛిన్నం చేసి సురక్షితంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే తీవ్ర నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హరిపురం గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి, ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, అడ్డూరి మోహన్, రైతులు యార రాజయ్య, శేరు చంద్రమోళి, కాశిపేట పోషం, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మంపల్లి గ్రామ అభివృద్ధికి
## అందరూ సహకరించాలి
### -సర్పంచ్ నక్క రాజేశ్వరి

ముత్తారం, ప్రభాతవార్త:



ఖమ్మంపల్లి గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ నక్క రాజేశ్వరి కోరారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులు, పెండింగ్ పనులపై గ్రామ ప్రజలు, యువకులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సర్పంచ్ స్పందిస్తూ.. ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బద్రు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాలు గోటితో

**రామగిరి ప్రభాతవార్త:**కమాన్ పూర్ మండల కేంద్రంలోని శివాలయంలో కోటి తలంబ్రాలు గోటితో బుధవారం మహిళలు ప్రారంభించారు. భద్రాచలంలో శ్రీరామనవమి తలంబ్రాల్లో భాగంగా శ్రీ భక్త రామదాసు భక్తమండలి భూపాలపల్లి జిల్లా చల్పూర్ గ్రామం నుండి కమాన్ పూర్ కు వరి ధాన్యాన్ని చిన్న పాకెట్లలో తీసుకువచ్చారు. దీంతో మండల కేంద్రంలోని శివాలయంలో ఆయా వడ్ల గింజలను గోటితో తీస్తూ కోటి తలంబ్రాలుగా మార్చేందుకు రామ నామాన్ని జపిస్తూ మహిళలు వడ్ల ను గోటితో బియ్యాన్ని తీశారు. ఆయా బియ్యాన్ని భద్రాచలంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో తలంబ్రాలుగా వాడతారు. దీంతో కోటి తలంబ్రాలు గోటితో కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మల్లీశ్వరి, లావణ్య, మట్ట శారద, విజయ, కోలేటి కవిత, సునీత, జ్యోతి, రమ పాల్గొన్నారు.

## బకాయిలను వెంటనే చెల్లించాలి

### బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

**రామగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధీనం నుండి రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలను సింగరేణి సంస్థకు వెంటనే చెల్లించాలని, రాజకీయ ప్రేరేపిత సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సాంఘ్ బిఎంఎస్ పాల్గొనదని బి ఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. బుధవారం రామగుండం ఆర్ జి 3 ఏరియా ఓసిపి టు ప్రాజెక్టు పై ఏరియా కార్యదర్శి రౌతు రమేష్ పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడారు. దేశంలో పనిచేస్తున్న సుమారు 40 కోట్ల మంది సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు వర్తించే విధంగా కార్మిక శ్రామిక ఆకర్షణ గా ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు సుమారు 51, 149 కోట్లు యుద్ధ ప్రతిపాదికన చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిట్ కార్యదర్శి మర్రి సంతోష్, పోన్నమనేని వేణుగో పారావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గోగుల విద్యాసాగర్, జాయింట్ సెక్రెటరీ కుమ్మరి నాగేష్, ఎండి జానీ మియా, సురేందర్, సల్ల వేణు , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జి3 రిటైర్డ్ జీఎం దంపతులను సన్మానించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:**రామగుండం ఆర్‌జి3 రిటైర్డ్ జీఎం నరేంద్ర సుధాకర రావుఅలివేణి దంపతులను బుధవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన ఇటీవలనే పదవి విరమణ పొందారు. ఆర్జీ3 డివిజన్ కు, ప్రభావిత గ్రామాలకు ఆయన అనేక సేవలు చేసి అందరి మన్నలలు పొందారని వారు అన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఫోటో ఫ్రేమ్ అందచేశారు. కాగా సర్పంచ్ గా నూతనంగా గెలిచినం దుకు రిటైర్డ్ జీఎం దం పతులు నరేంద్ర సుధాక రరావు అలివే ణిలు సర్పంచ్ పల్లె ప్రతిమ పివీ రావు లను ఘనంగా సన్మా నించి అభినం దించారు.



# మంథని వార్త

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ బస్టాండ్ వద్ద మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జపతి శేఖర్ ,వార్డు సభ్యులు రెండ్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు సైండ్ల సత్యనారాయణ,మెట్టు కిష్టయ్య,బొంకురి పోచం, మల్యాలమోహన్,ఇరుగురాల సంతోష్,బిరుదు లక్ష మ్రయ్య, బూస కనకయ్య,నాగుల కృష్ణ, మల్యాల పరశురాం, ఆసం ప్రభాకర్ ,మల్యాల సురేష్ ,బొమ్మనవేణి శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఓటర్ల యోగక్షేమాలను తెలుసుకున్న పెద్దపల్లి డీసీపీ

### గోదావరిఖని ఏసీపీ పోలింగ్ కేంద్రం వద్ద మానవీయ దృశ్యం

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బుధవారం మంథని ప్రభుత్వ బాలుర హై స్కూల్, గురుకుల హై స్కూల్ మంథని, పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులతో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ వృద్ధులతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసావా, పోలింగ్ కేం ద్రలోకి వెళ్ళడానికి పోలీస్ వారు సహాయం చేశారా, ఆరోగ్య పరిస్థితి బాగుందా అని మానవత్వంతో అడిగి తెలుసుకొన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ రామ్‌రెడ్డి సూచించారు.

## మంథనిలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### మంథని లో 76.76 పోలింగ్

మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికలు మంథని పట్టణంలో బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలోని 13 వార్డుల్లో ఉదయం 7 గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి క్యూ లైన్ లో నిల్చున్నారు. 13 వార్డులు గాను 14, 402 ఓటర్లకు11,056 మందితమ ఓటు హక్కును వినియోగించు కున్నారని అసిస్టెంట్ ఎన్నికల అధికారి కమిషనర్ మనోహర్ తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల సిబ్బంది వయోవృద్ధులు, వికలాంగులకు వీల్ చైర్ ద్వారా పోలింగ్ బూత్ లోకి తీసుకెళ్లి ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు. పోలింగ్ స్టేషలను పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి ,గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. మంథని మున్సిపల్ 13 వార్డులకు గాను పురుషులు 5,393, మహిళలు 5,663 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# ధర్మపురిలో పోలింగ్ ప్రశాంతం

## 75.16 శాతం పోలింగ్ నమోదు

ధర్మపురి,ప్రభాతవార్త:





ధర్మపురి మున్సిపల్ ఎన్నికల కోసం బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపల్ పరిధిలో 15 వార్డుల్లో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఉదయం 7 గం. నుండి ఓటర్లు ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ పరిధిలో 14035 మంది ఓటర్లు ఉండగా 10549 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 4827మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, మహిళలు 5721 మంది , ఇతరులు ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 75.16 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సాయంత్రం 5 గం. వరకు పోలింగ్ నిర్వహించగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల సిబ్బంది ఎన్నికలకు సంబంధించి సామాగ్రిని తిరిగి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ సీతాలక్ష్మి ౣ, ఎన్నికల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని 5 మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### జిల్లాలో 70.13శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో మున్సిపాలిటీలో బుధవారం పోలింగ్ ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగినట్లు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. మొత్తం ఐదు మున్సిపాలిటీల లో మొత్తం 136 వార్డులకు, 379 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఓటర్లు ఎంతో చైతన్యంతో, బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువ ఓటర్లు ఎన్నికల ప్రక్రియ లో ఉత్సాహంగా పాల్గొన్నందున వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలకు, ఎన్నికల్లో పాల్గొని సమన్వయం తో పనిచేసిన వివిధ స్థాయిల అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి, ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి మరియు ఎన్నికల సమగ్ర సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసిన పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం వల్ల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో తదుపరి ప్రక్రియలను కూడా నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జిల్లాలో 5 మున్సిపాలిటీలలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్.ఓ అధికారులకు ఆదేశించారు.అంతకుముందు మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పరిశీలించారు.పోలింగ్ జరుగుతున్న సరళి మరియు ఓటర్లకు కల్పించిన సదుపాయలను ప్రత్యక్షంగా పరుశీలించారు. అలాగే పోలింగ్ సిబ్బంది ఓటర్లకు ఓటు హక్కు వినియోగించే తీరును పరిశీలించారు.ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు మరియు తదితరులు పాల్గొన్నారు.




## గర్భిణీలకు సీమంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బుధవారం సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, ఉపసర్పంచ్ ఎగుర్ల మహేందర్, పంచాయతి కార్యదర్శి శీలం నరేందర్, అంగన్వాడీ టీచర్ సింగిరెడ్డి లక్ష్మి, మహిళలు, గర్భిణులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

పెగడపల్లి-ప్రభాతవార్త:



మండలంలోని అయితుపల్లి లో ఇందిరమ్మ ఇల్లుకు సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య ముగ్గు పోసి ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ మంజుల , ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, వార్డుసభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ వేతనాలు తెలుసు కుందామా!

జగిత్యాల టౌన్ ప్రాణాత వార్త:

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం చెల్లించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపాలిటీల్లోని చైర్ పర్సన్లు, వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లకు ఇస్తారు.ప్రభుత్వం 2021నవంబర్లో మున్సిపాలిటీల్లో గెలుపొందిన వారికి చెల్లించనున్న గౌరవ వేతనాలను ఖరారు చేస్తూ జీవో 199ను జారీ చేసిందని,ఆ ఉత్తర్వుల వివరాలను తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ తో పాటు ఇతర నగర పాలక సంస్థలను, మున్సిపాలిటీలను కేట గేరీలుగా విభజించారు. హైదరాబాద్ మహా నగర పాలక సంస్థతో పాటు ఇతర నగర పాలక సంస్థలను కేటగిరి 1 లో చేర్చారు.50వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలను కేటగిరి2 లో, 50 వేల లోపు జనాభా కల్గిన మున్సిపాలిటీలను కేటగిరి 3గా విభజించి గౌరవ వేతనాలు చెల్లిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ల కు రూ. 65వేలు, డిప్యూటీ మేయర్ కు రూ.32.500,కార్పొరేటర్ కు రూ. 7,800 ల వంతున చెల్లిస్తున్నారు.కేటగిరి 2కు చెందిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ కు రూ. 19,500,వైస్ చైర్ పర్సన్ కు రూ. 9,750,కౌన్సిలర్ కు రూ. 4,550,కేటగిరి 3 కు చెందిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ కు రూ. 15,600,వైస్ చైర్ పర్సన్ కు రూ. 6,500,కౌన్సిలర్ కు రూ. 3,250 వంతున గౌరవ వేతనం చెల్లిస్తున్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం డైరీ ఆవిష్కరించిన ఐ అండ్ పి ర్ కమిషనర్

వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సమాచార హక్కు రక్షణ చట్టం డైరీని ఐ అండ్ పి ర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ ఆవిష్కరించారు. మంగళవారం సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీని అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# సజావుగా మున్సిపల్ ఎన్నికలు



❖ కలెక్టర్ పమేలా సత్పతి ❖వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పర్యవేక్షణ

❖కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు2026లో భాగంగా కరీంనగర్




జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందనీ కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల సరళని పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ నుండి ఎన్నికల తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు.కరీంనగర్ రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ కార్యాలయం, జ్యోతినగర్ లోని ఎస్సార్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వారికి మొక్కలు అందజేశారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివే దికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు.సాయం త్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్విని యోగం చేసుకునేందుకు అవ కాశం కల్పించామన్నారు

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లొకేషన్ లో ఉన్న పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

### ఎన్నికల సరళి పరిశీలన:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్ ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి ంచారు.

### కౌంటింగ్ కేంద్రం పరిశీలన:

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఈనెల 13న జరిగే కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో నమోదు చేయాలన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే దంపతులు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**






మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, సతీ మని దీప్తి తో కలిసి తమ ఓటు హక్కును బుధ వారం వినియో గించు కున్నారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే సం జయ్ మాట్లాడుతూ.. ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించే పండుగలాంటివని,అందరూ స్వచ్ఛందంగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.మెట్‌పల్లి, కోరుట్ల పట్టణ ప్రజలందరూ అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు..

◗సిరిసిల్లలో 77.55 వేములవాడలో 77.99 శాతం పోలింగ్

◗సిరిసిల్ల మున్సిపాలిటిలో కారు ఆదిక్యత....

◗ పలితాలపై అభ్యర్థుల్లో నెలకొన్న ఉత్కంఠ



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం రెండు మున్సిపాలిటిల్లో ఉదయం 7 గంటలకు ప్రారంబమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం మందకొండిగా ప్రారంబమైన పోలింగ్ నెమ్మది నెమ్మదిగా పుంజుకుంది. బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న సిరిసిల్లలో పాగా వేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించినప్పటికి ఆ పార్టీ గ్రూపు రాజకీయాలు అడ్డుగా మారాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ ఈసారి మున్సిపల్ ఎన్నికలను సవాల్‌గా తీసుకోవడంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. మున్సిపల్ ఎన్నికల్లో పలుచోట్ల హోరాహోరిగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు తలపడ్డప్పటికి అధిక స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. బలమైన అభ్యర్థులను దింపడంతో చాల వార్డుల్లో పోటాపోటి నెలకొంది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపా లిటిల్లో ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచారం నిర్వహించారు. చాల మంది అభ్యర్థులు ఓటు వేసే సమయంలో డబ్బులు ఇచ్చి ఓటర్లను ప్రలోబాలకు గురి చేశారు. వారం రోజుల పాటు సాగిన మున్సిపల్ సమరంలో ఓటింగ్‌ప్రక్రియ





ముగియడంతో బ్యాలెట్ బాక్స్‌లో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. విచ్చల విడిగా డబ్బు, మద్యం పంపిణీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు ముగిసిన తరువాత లెక్కల్లో మునిగి తేలుతున్నారు. వార్డుల వారిగా అభ్యర్థులు తమ అనుచరులతో ఓట్లు ఎన్ని వస్తాయో లెక్కలు వేసుకుంటున్నారు. హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో గెలుపొందుతామా...లేదా అని లెక్కలు వేసుకుంటూ టెన్షన్‌గా ఉన్నారు. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్‌ల్లో ఉండడంతో నరాలు తెగిపోయే ఉత్కంఠ కొనసాగనుంది. శుక్రవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం స్థానిక సినారె కళామందిరంలో చేపట్టనున్నారు. సిరిసిల్ల పట్టణంలో 39 వార్డులకు 170 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ 77.55 శాతంగా నమోదైంది. 30,466 మంది పురుషులు, 33,091 మంది మహిళలు ఇతరులు ఐదురుగు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మొత్తం 63.562 మంది మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములవాడలో 14,801 మంది పురు షులు, 17,070 మంది మహిళలు ఇతరులు పది మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 31,881 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరుగడంతో జిల్లా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మున్సిపల్ ఎన్నికల సరళిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు. పలు పోలింగ్ కేంద్రానలు సందర్శించి అధికారులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.



# అభ్యర్థుల భవిత... బ్యాలెట్ బాక్స్‌లో భద్రం

● ప్రశాంతంగా పురపాలక ఎన్నికలు

● చొప్పదండిలో పోలింగ్ శాతం 78.76

**చొప్పదండి ప్రభాతవార్త:**



పురపాలక సంఘం ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది చొప్పదండి పట్టణంలో ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలను తీసుకోగా ఏ చోట కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరిగింది పోలింగ్ శాతం 78.76అయింది పురుషులు5229 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మహిళలు 5731 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టణంలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు 14 వార్డులు ఉండగా ఒక్కొక్క వార్డుకు రెండు పోలి కేంద్రాలను ఏర్పాటు చేశారు అభ్యర్థులు పురపాలక సంఘం కౌన్సిలర్లుగా నెగ్గాలని ఇన్నిరోజులు ప్రయత్నాలు చేసి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు ఓటర్ నాడిని పట్టుకొని తాము అభివృద్ధి చేస్తామని హామీల వర్షాన్ని కురిపించి ఓటర్లు ఆకట్టుకునే ప్రయత్నాలను అన్ని రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా చేపట్టారు బుధవారం నిర్వహించిన ఎన్నికలలో ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని రాజకీయ నాయకుల భవితను బ్యాలెట్ బాక్స్ లో భద్రపరిచారు ఈ బాక్సులను బుధవారం సాయంత్రం చొప్పదండి యుపట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూముకు పోలీస్ బందోబస్తుతో తరలించారు స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ గట్టి బందోబస్తు నిర్వహించారు